క్లుప్తంగా

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ : పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55శాతం మార్కులు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తుదారులకు 50శాతం మార్కులు ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్‌లతో పాటు బోధన అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఈ నెల 14లోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వృక్షశాస్త్రంలో 01, జంతు శాస్త్రంలో 01చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

12న సీఓఈ ప్రవేశ పరీక్ష

దేవరకొండ : ఈనెల 12న దేవరకొండలోని తెలంగాణ గిరిజన మహిళా కళాశాలలో సీఓఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.శ్యామల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కళాశాల వద్దకు నిర్ణీత సమయానికి గంట ముందు హాల్‌టికెట్, అవసరమైన పరీక్ష సామగ్రితో హాజరుకావాలని ఆమె తెలిపారు. పరీక్ష ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్. 6300144583, 9052227457లో సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేస్తున్న డాక్టర్ ఆనంద్

మిర్యాలగూడ : మండలంలోని తుంగపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు బంజార మహిళ ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా గురువారం పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటానాయక్, సమత, సుజాత, ఈసీ గోపాల్ పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్స్ భవన్‌లో వైద్య శిబిరం


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న రైస్‌మిల్లర్లు

మిర్యాలగూడ : పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో గురువారం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్, మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరిలు ప్రారంభించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరు శ్రీనివాస్ మాట్లాడారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 250మంది ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రైస్‌మిల్లర్లు, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు పాటించాలి


కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస సమరధ్

మిర్యాలగూడ అర్బన్ : వైద్యుల సూచనలు పాటిస్తూ సరైన చికిత్స తీసుకుంటే కిడ్నీ సమస్యలు రావని, ఆహారపు అలవాట్లను మార్చుకుంటే కిడ్నీ సమస్యలు రాకుండా ఉంటాయని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరధ్ అన్నారు. గురువారం వరల్డ్ కిడ్నీ డేలో భాగంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌లో కేక్ కట్ చేసిన అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ రంగయ్య, ఇన్‌చార్జ్ రాంబాబు తదితరులున్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో చేపడుతున్న సుందరీకరణ పనులు, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం నీలగిరి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో డ్రెయినేజీ నిర్మాణ పనులు, మిర్యాలగూడ రోడ్డులో, పెద్దబండ ప్రాంతాల్లో చేపడుతున్న రహదారి విస్తరణ, పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ ఏసీపీనాగిరెడ్డి, డీఈలు అశోక్‌కుమార్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వడ్డీ మినహాయింపు లేనట్టేనా?

- ఈనెల చివరి వరకు ఆస్తి పన్ను వసూలుకు గడువు
- మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేసే యోచనలో అధికారులు


మిర్యాలగూడ పట్టణం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని ఆస్తి పన్ను బకాయిదారులకు ఈ సారి వడ్డీ మినహాయింపు ఇవ్వకూడదనే నిర్ణయానికి ప్రభుత్వం వచినట్లు తెలస్తుంది. ఆస్తి పన్ను వడ్డీతో సహా పూర్తి స్థాయిలో వసూలు చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో అధికారులు పూర్తి స్థాయిలో వసూలు చేసేందుకు దృష్టి సారించారు. మొండి బకాయిదారులకు ఇప్పటికే వడ్డీ రెట్టింపు కావడంతో పన్నులను పూర్తి స్థాయిలో చెల్లింపులు కొంత ఇబ్బందులుగా మారే పరిస్థితులు అధికంగా ఉన్నాయి.

వసూళ్లపై ప్రత్యేక దృష్టి

మున్సిపాలిటీలో కరెంటు, ఏరియర్స్‌లు కలుపుకొని మొండిబకాయిలతో కలిపి రూ.27కోట్ల 36లక్షల76వేలు వసూలు చేయాలనే డిమాండ్ ఉండగా ఈనెల 9వ తేదీ వరకు రూ.10కోట్ల 9లక్షల 84వేలు వరకు వసూలు అయింది. ఇంకా రూ.16కోట్ల 71లక్షలు ఈనెల చివరి వరకు వసూలు చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలరు. మున్సిపాలిటీలోని 48 వార్డులలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో ఆర్‌ఐ ఆధ్వర్యంలో ఆరుగురు బిల్ కలెక్టర్లను రెండు టీంలుగా ఏర్పాటు చేశారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వం ఏమైనా వడ్డీ మాఫీ చేస్తుందేమోనని బకాయిదారులు ఎదురు చూస్తున్నారు. దీంతో పూర్తి స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అవుతుందో లేదోనని అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. ప్రతి ఏటా ఎంతో కొంత మినహాయింపులు ఉంటూనే వస్తున్నాయి. దీంతో బకాయిదారులకు ఊరటనిచ్చేది . ఈ ఏడాది మాత్రం అలాంటి ఉత్తర్వులు ఏమీ వెల్వడలేదు. పైగా పూర్తి స్థాయిలో వసూలు చేయాలని ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తుంది. అంతేగాక రెవెన్యూ రికవరి యాక్టు కింద ఆస్తులను సైతం జప్తు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఆస్తులు జప్తు చేస్తాం



ప్రభుత్వం నుంచి ఆస్తి పన్నుల వడ్డీ మాఫీకి సంబంధించిన ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. పాత బకాయిలతో పాటు ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని సారించాం. కరోనా సమయంలో ప్రభుత్వం రెండేళ్ల పాటు మినహాయింపుకు అవకాశం కల్పించింది. ఈ నెల 31వ తేదీలోగా ఆసత్త పన్ను చెల్లించకుంటే రెవెన్యూ రికవరి యాక్టు కింద పాత బకాయిలు చెల్లించని వారి ఆస్తులను జప్తులు చేసే విధంగా జిల్లా కలెక్టర్‌కు ప్రపోజల్‌ను ఈ వారంలో పంపుతున్నాం. మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ పన్నుల చెల్లించి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలి.

– రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడ

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : నూతనంగా ఎన్నికైన హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హాలియా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సమావేశ మందిరంలో గురువారం మార్కెట్ కమిటీ పాలక మండలి తొలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై మాట్లాడారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు పని చేయాలన్నారు. హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో రైతులకు మేలు జరిగేలా చూడాలని, వ్యవసాయ మార్కెట్ ఆదాయం పెంచుకునేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యుల సహకారంతో హాలియా వ్యవసాయ మార్కెట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుతామన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అనంతరం మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన పలు అంశాలపై పాలక మండలి సభ్యులతో చర్చించి తీర్మానం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లుతో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లు కలిసి ఎమ్మెల్యే నోముల భగత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర సొసైటీ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగయ్య, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి


ఏపీజీవీబీ మినీ బ్యాంకుమిత్ర కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ దేవ్లానాయక్

హాలియా : ఏపీజీవీబీ మినీ బ్యాంకు మిత్ర సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ హాలియా బ్యాంకు మేనేజర్ దేవ్లా నాయక్ అన్నారు. మండలంలోని పేరూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీజీవీబీ మినీ బ్యాంకు మిత్రను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల సౌకర్యం కోసం గ్రామంలో నూతనంగా మినీ బ్యాంకు మిత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినీ బ్యాంకు మిత్ర ద్వారా అన్ని రకాల సేవలు అందుతాయన్నారు. అనంతరం బ్యాంకు మిత్ర ఏజెంట్‌గా ఆర్కపల్లి శ్రీకాంత్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు, స్టేట్ ఇన్‌చార్జ్ ఆర్ పవన్‌కుమార్, ఛానల్ మేనేజర్ ఎస్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ శివప్రసాద్, స్థానిక సర్పంచ్ యడవెల్లి సుధారాణి నాగరాజు, నాయకులు పసుల శ్రీరాములు, షేక్ జానీపాష, పసుల సోమయ్య, కొండూరు శోభన్‌బాబు, షేక్ అస్గర్, పసుల రవి, జానపాటి లింగయ్య, మంగయ్య, షేక్ అబ్దుల్, బైరు సైదులు, గుండెబోయిన అంజయ్య, బుడిగ శివ, కొండల్, షేక్ గని, యడవెల్లి శంకర్, పాపయ్య పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి : పదోతరగతి ఇంటర్నల్ మార్కులను గురువారం మానిటరింగ్ టీం అధికారులు పరిశీలించారు. మండలంలోని శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాల, గుడిపల్లి, మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు ఇంటర్నల్ మార్కులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మానిటరింగ్ టీం సభ్యులు కె. శ్రీనివాస్, శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్‌లు, ఆయా పాఠశాలల హెచ్‌ఎం పాల్గొన్నారు.


శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాలలో పరిశీలిస్తున్న అధికారులు

క్రీడా స్ఫూర్తితో మెలగాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి


గెలుపొందిన విజేతలకు బహుతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : క్రీడల్లో గెలుపోటములు సహజమని యువకులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సీకే యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో 20 రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారంతో ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ క్రీడల ప్రాధాన్యతను గుర్తించి క్రీడాభివృద్ధికి గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడా రంగానికి పెద్దపీట వేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్‌తో పాటు ఉన్నత స్థానానికి ఎదగడానికి మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యపడుతుందన్నారు. అనంతరం మొదటి బహుమతి పొందిన కామారెడ్డిగూడెం(నల్లగొండ) జట్టు, ద్వితీయ బహుమతి సీకే యూత్ జట్టు, తృతీయ బహుమతి ఎంసీకేఆర్ యువసేనా బోయగూడెం జట్టు, చతుర్థ బహుమతి కామారెడ్డిగూడెం(నాగయ్య) జట్టు, పంచమ బహుమతి పంగవానికుంట, షష్టి బహుమతి బంకాపురం జట్లకు నగదుతో పాటు షీల్డ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, సొసైటీ చైర్మన్ కేవీ రామారావు, తిరుమలగిరి మండల జెడ్పీటీసీ సూర్య బాష్య నాయక్, ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీకే యూత్ సభ్యులు బండి రమేష్, శేఖర్, ఎల్లయ్య, మల్లేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి

దేవరకొండ : అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండలో నిర్వహించిన హోటల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. హోటల్ కార్మికుల భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మిర్యాలగూడ టౌన్ : టీఎస్‌ఆర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్ గురువారం ప్రకటించిన ఫలితాల్లో పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్, కోచింగ్ సెంటర్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు సీట్లు సాధించినట్లు ఆ స్కూల్‌డైరెక్టర్ ఎస్. సైదులు విలేకరులకు తెలిపారు. బీసీ విభాగం నుంచి జె. యశ్వంత్ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు, ఎస్ శ్రావణ్ 11వ ర్యాంకు, కె. సిద్దు 31వ ర్యాంకును సాధించగా ఎస్టీ విభాగంలో డి. అశోక్ రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు, ఎం. దత్తు 12వ ర్యాంకు, టి. సాత్విక్ 31వ ర్యాంకు సాధించారు. అదే విధంగా ఎస్సీ విభాగంలో డి. సాత్విక్ 36వ ర్యాంకును సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. సైనిక్ స్కూల్‌లో సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సైదులు, ఉపాధ్యాయులు రూప, పాపయ్య, నాగయ్య, చంద్రయ్యలు ప్రత్యేకంగా అభినందించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి


అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ గోపిరాం

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీకి సంబంధించి పట్టణశివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ గోపి రాం సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. గురువారం డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆయన ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. అంతేగాకుండా డ్రెయినేజీ, తాగునీరు పనునలు సైతం ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత పీఆర్, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఇప్పటికే విద్యుత్ పనులు పూర్తయినట్లు ఆయన తెలిపారు. అనంతరం డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి అన్ని బ్లాక్‌లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు.ఆయన వెంట తహసీల్దార్ రాజు, పీఆర్ ఏఈ శంకర్, ఆర్ఐ వెంకట్, తదితరులున్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

పెద్దవూర : ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో హత్య, ఆత్మహత్యలకు సంబంధించి ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జోగు రమేష్, బెజవాడ అనిల్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లా మున్ననూరు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థినిది ఆత్మహత్య కాదని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మేకల పవన్, వేముల శ్రావణ్, శివకుమార్, అంజలి, గీత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి

పెద్దఅడిశర్లపల్లి : మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిల్క మర్రి గ్రామపంచాయతీలోని సూర్యపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, ఏవిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మమూనా, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బోద్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు పల్లె సత్యనారాయణ,యాదగిరిరెడ్డి, భవాని, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, సతీష్, సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.

దుకాణ సముదాయాల నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎంసీ పాలక మండలి సభ్యులు

పెద్దవూర : మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో దుకాణాల(మడిగలు) నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని గురువారం హాలియా వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులు పరిశీలించారు. గురువారం నిర్వహించిన ఏఎంసీ పాలక మండలి సమావేశంలో పెద్దవూర వ్యవసాయ సబ్ మార్కెట్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నందున కొన్ని దుకాణాలను ఏర్పాటు చేసి మార్కెట్ కమిటీ ఆదాయం పెంచుకునేందుకు తీర్మానం చేశారు. దీంతో పాలకమండలి సభ్యులు స్థలాన్ని పరిశీలించి ఏ ప్రదేశంలో దుకాణాలు నిర్మించాలన్న దానిపై చర్చించారు. అలాగే రైతుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డులో కల్లాల కోసం సీసీ ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా ఏఎంసీ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, డైరెక్టర్లు రాజేష్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మస్తాన్, హరిసింగ్‌నాయక్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక


పిట్టలగూడెంలో నియామక పత్రం అందజేస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య

గుర్రంపోడు : గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం, కొప్పోలులో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య అధ్యక్షతన ఎన్నుకున్నారు. పిట్టలగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా మరెడ్డి లక్ష్మారెడ్డి, కొప్పోలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పిట్టలగూడెం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా పగడాల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కట్ట నర్సింహ్మా, సహాయ కార్యదర్శిగా బండారు మల్లయ్య, రైతు సంఘం అధ్యక్షుడిగా పోలె దుర్గా ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పెరిక స్వామి, యువజన అధ్యక్షుడిగా పోలె రవీందర్, తదితరులను, కొప్పోలు గ్రామ శాఖ ఉపాధ్యక్షునిగా బైరవోని నగేష్, ప్రధాన కార్యదర్శిగా చింతల నాగయ్య, కోశాధికారిగా పందుల రవి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, కమతం జగదీశ్వర్‌రెడ్డి, దైద పృద్వీరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ ఉద్దూరి నరసింహ రెడ్డి, నిడమనూరు మండల అధ్యక్షుడు మంద తిరుపతయ్య, హాలియా టౌన్ అధ్యక్షుడు వేముల రామస్వామి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు మట్టపల్లి ముత్తారెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి ముజ్జ రవి, వెంకటయ్య, ఊర ఏసు, శోభ పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయంలో హోలీ వేడుకలు


హోలీ సంబరాల్లో పాల్గొన్న యువత

పెద్దవూర : మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చింతపల్లితండాలో గిరిజనులు ఐదేళ్లకొకసారి నిర్వహించే హోలీ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున తండావాసులు సమీపంలోని అటవీ ప్రాంతంలో తమ భుజాలపై మోసుకు తెచ్చిన పెద్ద వృక్షాలను పెద్ద మంటను వేసి కామదహనం చేశారు. అనంతరం ఐదేళ్ల కాలంలో జన్మించిన పిల్లలను ఇంటి ముందు కూర్చోపెట్టి ఆ చిన్నారులకు తండా పెద్ద మనుషులు అంతా కలిసి పాయసం తినిపించటం ఆచారంగా వస్తుంది. ఐదేళ్ల కాలంలో ఎంత మంది పిల్లలు పుట్టారో అన్ని ఇళ్ల ముందు ఈ తతంగం నిర్వహిస్తారు. చిన్నా, పెద్దా, ఆడా, మగా తేడాలేకుండా ఒకరికొకరు రంగులను చల్లుకుంటూ గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఆర్‌టీఓ జటావత్ రాంకుమార్‌నాయక్, ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, మాజీ ఎంపీటీసీ సోమ్‌నాథ్, తండావాసులు జటావత్ బాలాజీనాయక్, పంతు, నాను, ఆంగోతు భగవాన్, శివ, మురళి, రవి, దస్రూ పాల్గొన్నారు.

కార్మికులకు మోటార్‌సైకిళ్లు ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వంగూరు రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో శవులు, నర్సింహ, శంకర్, వెంకటయ్య, రాంబాబు పాల్గొన్నారు.

బాధితులకు జానారెడ్డి పరామర్శ


సుధాకర్‌రెడ్డి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న జానారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన రిటైర్డ్ అధికారి, మాజీ మంత్రి జానారెడ్డి చిన్ననాటి చిన్ననాటి మిత్రుడు పల్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, పల్‌రెడ్డి యశోదమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో గురువారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అల్వాలలోని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, నాయకులు నాంపల్లి సైదులు, పెంకీసు వెంకట్‌రెడ్డి, మాలే శేఖర్‌రెడ్డి, పరుశరాములు, సదాశివరెడ్డి, వెంకట్‌రెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు


ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి

మిర్యాలగూడ : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని ఉద్యానశాఖ అధికారి అనంతరెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో సబ్సిడీపై ద్వారా వచ్చిన మొక్కలను జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండీ.మోసిన్‌అలీ వ్యవసాయ క్షేత్రంలో నాటి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, బీసీ ఇతర కులాలకు 80శాతం రాయితీపై మొక్కలను అందజేస్తుందన్నారు. ఆయిల్‌పామ్ సాగును చేయడం ద్వారా రైతులకు వ్యయ ప్రయాసలు తక్కువని, నాలుగేండ్లలో పంట దిగుబడి వస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి కృషి

దేవరకొండ : గౌడ కులస్తులు ఆరాధ్య దైవంగా కొలిచే లింగమయ్య స్వామి దేవాలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని తాటికోల్ గ్రామంలో లింగమయ్య స్వామి దేవాలయ ప్రహరీ, నంది మండప నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. తన సొంత ఖర్చులతో ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో గ్రామాభివృద్ధికి తాము కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరి, గిరి, కాటంగౌడ్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, బాలయ్య, పాల్గొన్నారు.

గీతకార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి


గీతకార్మికుడిని పరామర్శిస్తున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడు నక్కల జానయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన నక్క జానయ్య ప్రమావశాత్తు తాటి చెట్టుపై నుంచి తీవ్ర గాయాలు కావడంతో ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం జానయ్యను ఆయన పరామర్శించి మాట్లాడారు. ఆయన వెంట ఆకిటి రామస్వామి, గువ్వల అంజయ్య, మట్టయ్య, రామలింగం, వెంకటమ్మ, సైదమ్మ, మహేష్ పాల్గొన్నారు.